నేటి వార్తలకు...నేడే అక్షర రూపం

# భూగోళ

E-NEWS

PUBLISHED FROM JAYASHANKAR BHUPALAPALLY సంపుటి :14 ఆదివారం, మార్చి23. 2025 సంచిక:223







కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం
కోటగుళ్ళ గణపేశ్వరునికి శుక్రవారం ప్రత్యేక అలంకరణ
- భూగోళం,గణపురం

## సరస్వతి పుష్కరాల ఏర్పాట్ల అంచనాలు పంపండి

### కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి భూగోళం ప్రతినిధి**

సరస్వతి పుష్కరాల కోసం చేపట్టనున్న తాత్కాలిక ఏర్పాట్లకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం ఐడిఓసి కార్యాలయం లో జరిగిన సమీక్షా సమావేశంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, దేవాదాయ, పర్యాటక ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. గతంలో శాశ్వత పనులకు అంచనాలు అందచేసారని, కానీ కొన్ని తాత్కాలిక పనులు చేపట్టాల్సి ఉందని ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పుష్కరాల్లో చేసిన ఏర్పాట్లు సమాచారం భక్తులకు ఉపయోగపడేలా మొబైల్ యాప్ తయారు చేసే అంశాలను పరిశీలించారు. మొబైల్ యాప్ లో సమగ్ర సమాచారం ఉండాలని సూచించారు. టెంట్ సిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రధాన కూడళ్లలో తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారు సూచించారు. స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించేందుకు జోన్లు గా వారిగా విభజించి, ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓకు సూచించారు. ప్రవేశ మార్గాలు,రోడ్లు మరమ్మతులు, మెరుగుదల పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అవసరమైన మేరకు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటుతో పాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, మార్పు పనులను చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలు మరింతగా పెంచాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు సిబ్బంది ఏర్పాటుతో పాటు పనుల్లో

2లో..

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం



**భూపాలపల్లి భూగోళం**

భూపాలపల్లి ఏరియాలోని గనుల వద్ద శనివారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి.మధుకర్ రెడ్డి అధ్యక్షతన, కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ జనరల్ ఎలక్షన్స్ ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతిష్టాత్మకమైన బిసి బిల్లు మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు గాను, రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి, మంత్రివర్యులకు మరియు పిసిసి అధ్యక్షులకు, భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావుకు కృతజ్ఞతగా, అన్ని గనులు, డిపార్ట్మెంట్ల పైన పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ నాయకులు, అన్ని గనుల పిట్ సెక్రటరీలు మరియు అన్ని గనుల పిట్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ.. పోలీసుల బాధ్యత

### మీ కష్టసుఖాలను పాలుపంచుకుంటాం

### ములుగు జిల్లా ఎస్పీ శబరిష్

### కోయ వీరాపురం గ్రామాన్ని సందర్శన



**ములుగు భూగోళం ప్రతినిధి**

ప్రజల రక్షణకు పోలీసుల బాధ్యత ఉంటామని,మీ కష్టసుఖాలను పాలుపంచుకుంటామని ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు. శనివారం జిల్లాలోని వాజేడు మండలంలోని కోయ వీరాపురం గ్రామాన్ని ఎస్పీ డాక్టర్ శబరీష్ పి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరిష్ గ్రామస్థులతో మాట్లాడుతూ... ప్రజల రక్షణ, భద్రత కోసం జిల్లా పోలీసులు ఎల్లవేళలా పాటుపడుతూ ఉంటారని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచుకోవచ్చని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.మావోయిస్టులకు ఎవరు కూడా ఆశ్రయం కల్పించవద్దని, వారి చేసే సంఘ విద్రోహ చర్యలలో పాలుపంచుకోవద్దని ప్రజలకు సూచించారు. అలా చేయడంవల్ల వారితోపాటు జైలు పాలు కావాల్సివస్తుందని, చట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసి వస్తుందని, దానివల్ల మీ కుటుంబాలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు, మావోయిస్టులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే డయల్ 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు.

. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని, ప్రభుత్వం తరపున రోడ్డు మంజూరు చేపించగలరని జిల్లా ఎస్పీని అభ్యర్థించారు. అలాగే తమ గ్రామం పరిధిలో సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు చేయాలని, మావోయిస్టుల రాకపోకలను అరికట్టాలని, తమకు రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. ప్రజల అభ్యర్థణలకు స్పందించిన జిల్లా ఎస్పీ రోడ్డు నిర్మాణ విషయమై త్వరలోనే కోయవీరపురం గ్రామానికి కొత్త రోడ్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అలాగే సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు గురించి పరిశీలిస్తామని వీలైనంత తక్కువ సమయంలో క్యాంపు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనీష్, వెంకటాపురం సిఐ కుమార్, ఎస్ఐ లు రాజ్ కుమార్, తిరుపతి, సివిల్ , సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి**



భూపాలపల్లి భూగోళం ప్రతినిధి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్( స్థానిక సంస్థలు)ఎల్ విజయలక్ష్మి అన్నారు. గణపురం మండలం చెల్పూరు గ్రామపంచాయతీ లో శనివారం ఎల్ఆర్ఎస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అద్భుతమైన అవకాశాన్ని కల్పించిందని ఎల్ఆర్ఎస్ కట్టే ఫీజుపై 25 శాతం రాయితీని ప్రకటించిందని అన్నారు. ప్రజలందరూ ఎల్ఆర్ఎస్ కట్టి తమ భూములను క్రమబద్ధీకరించుకోవాలని ఆమె కోరారు. ఎవరికైనా సందేహాలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ లో సంప్రదించాలన్నారుఎల్ ఆర్ఎస్ కట్టడం వల్ల భవిష్యత్తులో బిల్డింగ్ పర్మిషన్లు సులభంగా తీసుకోవచ్చన్నారు. మార్చి 31 వరకు మాత్రమే 25 శాతం రాయితీ అవకాశం ఉందని ప్రజలందరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్, ఎంపీడీవో ఎల్ భాస్కర్, టీపిఓ సునీల్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్**



**భూపాలపల్లి, భూగోళం :** రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను శుక్రవారం అర్ధరాత్రి నుండి అరెస్టులు చేస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా జోసఫ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఛలో అసెంబ్లీ కార్యక్రమం లేకపోయినా ఇంటలిజెన్స్ వ్యవస్థ లోపంతో, ప్రభుత్వ వైఫల్యం కారణంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యాశాఖకు సరిపడ నిధులు కేటాయించకుండా ప్రభుత్వ తప్పిదాలను ఎక్కడ ఏఐఎస్ఎఫ్ ప్రశ్నిస్తుందో అని తమ గొంతు నొక్కడానికి అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఇలాంటి అరెస్టులు ఎన్ని చేసినా అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నిరంతరం విద్యార్థుల పక్షాన ఉంటుందని ఈ సందర్భముగా జోసఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అక్రమ అరెస్టులు సరికాదు



**మరిపెడ భూగోళం :** అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న వారిని అక్రమ అరెస్టులు చేయడం తగదని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్ డిమాండ్ శనివారం మరిపెడ పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందన్నారు ఇప్పుడు.BRSV రాష్ట్ర ప్రశ్నించే గొంతులకు ఆపడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సీఎం ప్రకటించిన హామీలను గాలికి వదులుకొని అక్రమ అరెస్టులు చెయడం సమం కాదు ఆని హెచ్చరించారు .రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ నేతృత్వంలోని చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం భాగంగా మరిపెడ మండల పోలీసులు ముందస్తు అరెస్ట్ చెయ్యడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనను సవరించి విద్యాశాఖకు 15% నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా శాఖ మంత్రిని నియమించలని ప్రవీణ్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో భూక్యా భను నాయక్, వీరబాబు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల ఏర్పాట్ల అంచనాలు పంపండి

(మొదటి పేజీ తరువాయి)



వేగం పెంచాలని స్పష్టం చేశారు. గోదావరిలో చలువ పందిళ్లు వేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలాలు వద్ద మరుగు దొడ్లు, మంచినీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రచారానికి తయారు గోడ పత్రికల్లో భక్తులు పుష్కర సమాచారం తెలుసుకోవడానికి అనువుగా క్యూ ఆర్ కోడ్ ముద్రించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, ఇరిగేషన్, పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతి రాజ్, ప్రణాళిక, ఆర్టీసీ, పర్యాటక, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారి నిహీరకు జాతీయ స్థాయి ఉగాది పురస్కారం



## పలువురి అభినందనలు

**భూపాలపల్లి, భూగోళం**



కే ఎన్ డి చారిటబుల్ ట్రస్ట్, విశ్వవిఖ్యాత ఆర్ట్స్, కల్చరల్ అకాడమీ వారు సంయుక్తంగా పలు కళలలో సేవలు అందిస్తున్న, సేవ చేస్తున్న వారిని గుర్తించి ఉగాది 2025 పురస్కారాలను ఈనెల 16వ తేది ఆదివారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమం హైదరాబాదులోని చిక్కడపల్లి, త్యాగరాయ గాన సభలో నిర్వహించగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన చిన్నారి బోనగిరి నిహీరకు భరతనాట్యం విభాగంలో జాతీయ స్థాయి విశ్వ ( బాల ) విభూషణ్ అవార్డు 2025 ను అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ వీ ఆర్ వెంకటేష్, కోటేశ్వరమ్మ, దైవజ్ఞ శర్మ, గోల్డ్ మెన్ సూర్య, పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. చిన్నారి నిహీరకు పురస్కారం రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ నిహీరతో పాటు తల్లిదండ్రులు బోనగిరి రవళి, శ్రీకాంత్, మాస్టర్ తూర్పాటి తిరుపతి ( నాని ) లకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాజీ గవర్నర్ నరసింహన్ నివాసానికి కేటీఆర్

**చెన్నై భూగోళం :** తమిళనాడు రాజధాని చెన్నైలో పర్యటిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. తెలంగాణ మాజీ గవర్నర్ నరసింహన్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా నరసింహన్ దంపతులను కేటీఆర్ శాలువాతో సత్కరించారు. అనంతరం వారి యోగక్షేమాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారుకేటీఆర్‌తో పాటు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఉన్నారు.

# ఇంటి పన్నులు భారీగా వేయడం తగదు



**మరిపెడ భూగోళం**

ఇంటి పన్నులు రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీ కేంద్రంలో వేయని పన్నులు మరిపెడ మున్సిపాలిటీలో వేశారని మున్సిపల్ కేంద్రంలోని గృహాలకు సంబంధించిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సంబంధిత గృహవాసులు మరిపెడ పోలీస్ స్టేషన్లో, తాసిల్దార్ ఆఫీస్ లో, మరిప్పుడు మున్సిపాలిటీలో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మున్సిపాలిటీ అధికారులు సోమవారంలకు ఇంటి పన్నులు కట్టాలని లేనట్లయితే ఇండ్లకు తాళాలు వేస్తామని హెచ్చరించారు. వారు అనంతరం కలెక్టర్ వద్దకు వెళ్లి పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సురేష్, ఉప్పల వెంకటేశ్వర్లు, కారంపూడి లింగయ్య, వురుకొండ శ్రీనివాస్, ఉప్పల నాగేశ్వరరావు, శ్రీరంగం శ్రీను, తగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి భూగోళం ప్రతినిధి



చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపు కు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు శనివారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాటారం, మహాదేవపూర్ మండలాల్లో ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపు, రేగొండ మండలంలో బుద్దారం నుండి రామన్నగూడెం తండా వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన భూముల కేటాయింపు విషయమై అటవీ శాఖ అధికారులతో సమీక్షించారు. అటవీ, రెవెన్యూ, సర్వే, ఆర్ అండ్ బి, మెగా ప్రాజెక్టు అధికారులకు అవసరమైన భూముల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, ఈ ఈ యాదగిరి, తహసీల్దార్లు, మెగా ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

మరిపెడ భూగోళం



పదో తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి తెలిపారు. శనివారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సీతారాంపురం హైస్కూల్లో పదో తరగతి పరీక్షలు రాసి వచ్చిన విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లా స్థాయిలోనే మరిపెడ అగ్రస్థాయిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండీ అప్ప బాషా, టౌన్ ప్రెసిడెంట్ తాజుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాష్పంగు రవికాంత్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బిక్షపతి, అనంతగిరి రవి, బోర గంగయ్య, తగరు శ్రీనివాస్, గోరేమియా, యాకుబ్ భాష, సర్వర్ పాష, బంకా ప్రమోద్, పాఠశాల హెచ్ఎం రామచంద్రు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**

**ధర్మరావుపేటలో ఉపాధి హామీ పనుల పరిశీలన**

గణపురం భూగోళం

వేసవిలో ఉపాధి హామీ పని స్థలాల వద్ద కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం ధర్మారావుపేట గ్రామం లో జరుగుతున్న రోడ్డు పనులను అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ, నరేష్ ఎంపీడీవో భాస్కర్ లు పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి కూలీలకు పలు సూచనలు చేశారు. కొలతల ప్రకారం కూలీలు పని చేసి రూ.300 వేతనం పొందాలని అన్నారు

కూలీలు ఎండలో పనిచేయడం వల్ల వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కూలీలకు సూచించారు. కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్ లను పంపిణీ చేశారు. వారి వెంట ఏపీఓ రాజు,పంచాయతీ కార్యదర్శి షఫీ, బి టి ఎఫ్ రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత, కూలీలు తదితరులు పాల్గొన్నారు.





## జీవరాశుల మనుగడకు

# నీరే ఆధారం

**నీటి సంరక్షణ అందరి బాధ్యత**

**ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్**

మహాముత్తారం భూగోళం




:జీవరాశుల మనుగడకు నీరే ఆధారమని నీటి సంరక్షణ అందరి బాధ్యతని మహా ముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ములుగు పల్లి ఉన్నత పాఠశాల లో సమావేశం నిర్వహించారు అనంతరం విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన పోస్టర్ మేకింగ్ పోటీ నిర్వహించారు అనంతరం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జీవరాసుల మనుగడకు నీరు ముఖ్యమైందని మన దేశంలో నీటి కొరత అధికంగా ఉందని విద్యార్థులు తమ తల్లిదండ్రులను జాగృతం చేసి నీటి పొదుపు పై అవగాహన కలిగించాలని పేర్కొన్నారు అనేక దేశాలు నీటి కొరతతో అల్లాడుతున్నాయని రాబోయే తరాలకు నీటిని సమృద్ధిగా అందించడానికి నేటి నుండే నీటి పొదుపు అనేది ఒక ఉద్యమంలో కొనసాగాలని పేర్కొన్నారు నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి మీద ఉందని సామాజిక బాధ్యతగా భావించి నీటి పొదుపు పై విస్తృతంగా అవగాహన చేయడంలో విద్యార్థులు ఉండాలని పేర్కొన్నారు

అనంతరం బయాలజీ ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీరు నల్లాల ద్వారా నీరు ఎంతగానో వృధా అవుతుందని సకాలంలో స్పందించి విద్యార్థులు తమ బాధ్యతగా భావించి నీటి వృధాను అరికట్టడంలో ముందుండాలని పేర్కొన్నారు విద్యార్థులు నీటి సంరక్షణ గురించి తమ స్వీయ అనుభవాలను వివరించారు 9వ తరగతి విద్యార్థి కొండ గొర్ల గణేష్ నీటి సంరక్షణ పై వేసిన పోస్టర్ మేకింగ్ అందరినీ ఆకట్టుకుంది

అనతరం సతీష్ రెడ్డి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల చేత నీటి పొదుపు మీద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెనుకుల యాదగిరి జి సుధాకర్ రెడ్డి సి ఆర్ పి బాబు ఆర్ట్ టీచర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.